

# నవభూమి పాలమూరు

అనుబంధం

24 మార్చి ,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### వనపర్తి, గద్వాల బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల

# సమీక్ష సమావేశం

- గ్రామ స్థాయిలో బలోపేతం కావడం, స్థానిక సంస్థల ఎన్నికలలో
- పోటీ చేయడమే బహుజన సమాజ్ పార్టీ లక్ష్యం
- అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా జనాభా ప్రాతిపదికన రాజ్యాధికారంలో
- భాగం ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ




**వనపర్తి మార్చి 23(నవభూమి ప్రతినిధి):** బహుజన్ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు గుడెం ఎల్లస్వామి అధ్యక్షతన ఆదివారం పెబ్బేరు లో వనపర్తి జిల్లా, జోగులాంబ గద్వాల జిల్లా బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ నుంచి గ్రామస్థాయిలో బలోపేతం కావడం, స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడమే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశం జరిగిందని గుడెం ఎల్లస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర ఈసీ మెంబర్ గణపురం కృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా జనాభా ప్రాతిపదికన రాజ్యాధికారంలో భాగం ఇచ్చే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని, గ్రామీణ స్థాయిలో పార్టీని బలపరచాల్సిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆకెపోగు రాంబాబు, అసెంబ్లీ ఇన్చార్జ్ ఎం. మైబూస్ నాయుడు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు బంకల అజయ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గుడిసె రాంబాబు, పెబ్బేరు మండల టౌన్ అధ్యక్షులు ఎర్రం భరత్, అశోక్ సామ్రాట్ పెబ్బేరు టౌన్ ఉపాధ్యక్షులు జె.మనోహర్, బీవీఫ్ కన్వీనర్స్ బి.కార్తీక్,జె.లోకేష్, ఈ.పవన్, డి.వెంకటేష్, వెంకటాపురం స్వామి తదితరులు పాల్గొన్నారు.

### నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే

# కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు





### సూర్యుడు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ

# సజీవంగా ఉంటుంది

- డప్పు వాయిద్యాలతో మహిళలు నృత్యాలు చేస్తూ, పెద్ద పెట్టున నినాదాలు
- దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ
- కమ్యూనిస్టు పార్టీలను విమర్శించే నైతిక హక్కు లేదు
- రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**వనపర్తి మార్చి 23(నవభూమి ప్రతినిధి):** సూర్యుడు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటించారు. ఆదివారం దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ శతజయంతి సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. కొందరు కమ్యూనిస్టు పార్టీల పని అయిపోయిందని అంటున్నారని, ప్రజా సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీకి అంతం లేదన్నారు. అధికారం కోసం రోజుకో పార్టీ మారే వారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని,కమ్యూనిస్టు పార్టీలను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో అధికారం లేకపోయినా సిపిఐ వందేళ్లుగా సజీవంగా ఉందన్న విషయం వారు తెలుసుకోవాలన్నారు. దేశంలో జనతా పార్టీ, లోక్ దళ్, స్వతంత్ర పార్టీ అధికారంలో కొంతకాలం ఉన్నాయని, అధికారం పోగానే కనుమరుగయ్యాయని విమర్శించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లు కష్టజీవుల కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతోందని, సంపన్న వర్గాల వారు ఉండే బిజెపి, కాంగ్రెస్ పార్టీ నేతలకు కమ్యూనిస్టు పార్టీలు అంటే కంటగింపు అన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ తదితర పార్టీలు కమ్యూనిస్టు పార్టీని వాడుకొని మోసం చేశారని విమర్శించారు. మోసపోవటం కమ్యూనిస్టు పార్టీల వంతైందన్నారు. పెద్ద దొంగ కంటే చిన్న దొంగ మేలు అన్నట్టు బిజెపి, బీఆర్ఎస్ లు అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టామన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దోచుకుందని విమర్శించారు. ఇప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని కాంగ్రెస్ విమర్శల దాడి చేయటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పొత్తులు శాశ్వతం కాదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులు సొంతంగాపోటీ చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలను ఆదరించి అభిమానించేవారు కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ మాట్లాడుతూ బిజెపి మతతత్వ విధానాలను తిప్పి కొట్టాలన్నారు. దేశ సంపదను సంపన్నులకు దోచిపెడుతోందన్నారు. సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షత వహించారు. సభకు ముందు వనపర్తి శ్వేతా నగర్ సిపిఐ ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌక్ రాజీవ్ చౌక్ ఇందిరాపార్క్ వివేకానంద చౌక్ మీదుగా దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వరకు ఎర్రజెండాలు ఎర్ర చీరలు కండువాలు ధరించి డప్పు వాయిద్యాలతో మహిళలు నృత్యం చేస్తూ, పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, అబ్రహం, మోష, రాబర్ట్, గోపాలకృష్ణ, శ్రీహరి,ఎత్తం మహేష్, రవీందర్, కృష్ణవేణి, గీత, కుతుబ్, నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ, డంగు కుర్మయ్య, యూసఫ్, కాకం బాలస్వామి, నరేష్, వంశి, భూమిక, శిరీష, సహదేవుడు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో నిందితులకు శిక్ష

## ఇన్వెస్టిగేషన్‌లో ప్రతిభ చూపిన సిఐ రాంబాబు ప్రశంసా పత్రం అందుకున్న కొత్తకోట సీఐ రాంబాబు



**వనపర్తి మార్చి 23(నవభూమి ప్రతినిధి):** 2018 సంవత్సరంలో సైబరాబాద్ పోలీస్ సర్కిల్ పరిధిలో జరిగిన అత్యాచారం కేసుల్లో ఇన్వెస్టిగేషన్ నిర్వహించి నిందితులకు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించిన కేసులో ప్రతిభ చూపిన వనపర్తి జిల్లా కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న రాంబాబుకు ప్రతిభ అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు, శిక్ష విధించడంలో కీలక పాత్ర పోషించి ప్రతిభ చూపించి ఇన్వెస్టిగేషన్ చేసిన ప్రస్తుతం కొత్తకోట సిఐగా పని చేస్తున్న రాంబాబు గతంలో సైబరాబాద్ సర్కిల్ పరిధిలో పనిచేసిన సందర్భంలో అప్పట్లో జరిగిన అత్యాచారం కేసులో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తూ సాక్షులను న్యాయస్థానం ముందు హాజరు పరచడంతో న్యాయమూర్తి నిందితులకు పది సంవత్సరాలపాటు జైలు శిక్ష విధించిన సందర్భంగా సీఐ హైదరాబాద్ లోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మెయిన్ హాల్లో జరిగిన రివార్డు మేళ సందర్భంగా ఈ ప్రశంస పత్రం అందుకోవడం విశేషం విధి నిర్వహణలో చక్కటి నైపుణ్యత చూపిస్తూ ఇన్వెస్టిగేషన్ లో ప్రతిభ చూపడమే కాక అటు కేసు కు సంబంధించిన సాక్షాదారాలతో పాటు అన్ని ఆధారాలను న్యాయస్థానంలో పొందపరచడం వల్లనే నిదితులకు శిక్ష పడిందని అందువల్లనే ఇలాంటి కేసుల్లో కీలకపాత్ర పోషించిన సిఐ రాంబాబు అభినందిస్తూ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ప్రశంస పత్రం పొందిన కొత్తకోట సీఐ రాంబాబు సేవలను ప్రతి ఒక్కరు అభినందిస్తూ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం" పథకం కోసం యువతి,యువకులు దరఖాస్తు చేసుకోండి



**కల్వకుర్తి,మార్చి 23,నవభూమి:-** తెలంగాణ యువత కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, రూ.6 వేల కోట్లతో ప్రారంభించిన ఈ రాజీవ్ యువ వికాసం పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన యువకులకు లక్ష నుండి రూ.4 లక్షల రుణం మంజూరు చేయనుంది ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.వచ్చే నెల ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని,మొత్తాన్ని బట్టి 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పథకం ద్వారా తెలంగాణవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారని, నాగర్ కర్నూల్ జిల్లా యువత దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్ తెలిపారు.

# జై బాబు,జైభీమ్ జై సంవిధాన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి,మార్చ్ 23,నవభూమి:-** జై బాబు,జై భీమ్,జై సంవిధాన్, కార్యక్రమం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రంగారెడ్డి జిల్లాలో ఆదివారం నిర్వహించారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చందు రెడ్డి పాల్గొన్నారు.




## నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే


# కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు


- 300 ఇళ్లను సోదాలు
- చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు
- సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు

**వనపర్తి మార్చి 23(నవభూమి ప్రతినిధి):** ఆదివారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ ఎం.క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు, 12 మంది ఎస్సైలు, మొత్తం 88 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వనపర్తి టౌన్ పోలీస్టేషన్ పరిధిలోని రాంనగర్ కాలనీలలో పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించి సుమారు 300 ఇళ్లను సోదాలు చేశారు. పత్రాలు సరిగా లేని, నెంబర్ ప్లేట్ లేని 1 కారు, 3 ఆటోలు,62 ద్విచక్రవాహనాలు, మొత్తం 66 వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి వనపర్తి టౌన్ పోలీస్టేషన్ కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని, నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కాల, గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం, పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా,గుట్కా, గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడకూడదన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదన్నారు. ఇన్సూరెన్స్ గడువు ముగిషాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలని తెలిపారు.మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలని సూచించారు. మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటని, కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులుగా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చే అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. కాలనలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే దయల్ 100 కు గాని, సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్ లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్ లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపి లను పిన్ నెంబర్లను చెప్పకూడదు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ ఎం, కృష్ణ, కొత్తకోట సిఐ రాంబాబు, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై జలేందర్ రెడ్డి, అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్, మహిళ కానిస్టేబుళ్లు, హెూంగార్డ్స్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.













# ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక



**వనపర్తి మార్చి 23(నవభూమి ప్రతినిధి):**పెబ్బేరు లోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో 2006-07 పదవ తరగతి పూర్తిచేసుకుని నేటికీ 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తరగతులోని పూర్వ విద్యార్థులందరూ కలిసి పెబ్బేరులోని సహారా ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోన్నారు. 2006-07 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు అందరు కలుసుకుని మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసుకొని సరస్వతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమాలు ఉపన్యాసాలు పూర్తిచేసుకుని 2006 నుండి జరిగినటువంటి అనుభవాలను జ్ఞాపకం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేసుకోవడం జరిగింది అనంతరం పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు అందరూ మిఠాయిలు తినిపించుకుని సుఖసంతోషాలను మెమరీ వేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రవీందర్, బాలరాజ్,ఎల్.రాజశేఖర్,వెంకటేష్,సూర్య కర్ణ, రాఘవేందర్ గౌడ్, శాంతన్న, సరస్వతి, సునీత పూర్వ విద్యార్థులు ప్రవీణ్ కుమార్,రామస్వామి,భాను ప్రకాష్, ఎల్లయ్య, మల్లికార్జున్, శివకుమార్, రమేష్, రఘువర్ధన్,మేఘన, జ్యోతి, గౌతమి, నాగలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ఒక లారీ,2 ట్రాక్టర్ల పట్టివేత: ఎస్సై మాధవరెడ్డి



**కల్వకుర్తి,మార్చ్ 23,నవభూమి:-** అక్రమ ఇసుక తరలిస్తున్న వాహనాలను పట్టుకుని తెలిపారు. వివరాల్లోకి వెళితే ఆదివారం తెల్లవారుజామున డిండి చింతపల్లి నుండి ఒక లారీ అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా జెపి నగర్ దగ్గర మరియు రెండు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక తరలింపు చేస్తుండగా అక్రమ తరలిస్తున్న ఇసుక వాహనాలను కల్వకుర్తి లో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని కల్వకుర్తి ఎస్ఐ మాధవ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఇకనుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

# మాజీ ఎంపీటీసీ సరిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి,నవభూమి:-** కల్వకుర్తి నియోజకవర్గం లోని ఖానాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గార్లపాటి సరిత గుప్తా ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఖానాపూర్ గ్రామానికి వెళ్లి సరిత భౌతికకాయంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎంపీటీసీ సరిత మృతి ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే కసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.



# సమాజ శ్రేయస్సు కోసం రంజాన్ ఉపవాస దీక్షలు

## సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు"చల్లా వంశీ చంద్ రెడ్డి

## కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా ఇఫ్తార్ విందు





**కల్వకుర్తి,కడ్తాల్,మార్చ్ 23,నవభూమి :-**సమాజ శ్రేయస్సు కోసం రంజాన్ ఉపవాస దీక్షలు చేయడం ఎంతో గొప్ప విషయమని, నెల రోజులపాటు కఠిన ఉపవాసాలు చేస్తూ ఆధ్యాత్మిక తత్వాన్ని పెంపొందించుకోవడం సంతోషకరమైన విషయమని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డిఅన్నారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాంగిర్ బాబా శుక్రవారం ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరైన సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగింది.

# ముగిసిన ఒకేషనల్ పరీక్షలు

**వనపర్తి నవభూమి:-** జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియ ట్ ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ బ్రిడ్జ్ కోర్సు పరీక్షలు శనివారంతో ముగిశాయి. జిల్లా వ్యా ప్తంగా ఏర్పాటు చేసిన ఐదు సెంటర్లలో చివరి రోజు 837 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 793 మంది విద్యార్థులు మాత్రమే హా జరయ్యారని, 44 మంది గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని వా గ్దేవి, స్కాలర్స్, జూనియర్ కళాశాల సెంటర్లలో చివరి రోజు పరీక్షలు కొనసాగిన తీరును డీఐఈ వో తనిఖీ చేశారు.

# జల సంరక్షణే ప్రాణ సంరక్షణ

**పెద్దమందడి, నవభూమి:-** జ ల సంరక్షణే ప్రాణ సంరక్షణ అని, జిల్లా భూ గర్భ జలశాఖ అధికారిని దివ్యజ్యోతి అన్నారు. శ నివారం పామిరెడ్డిపల్లిలో నిర్వహించిన ప్రపం చ జల దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ విశ్వంలో స మస్త జీవకోటికి నీరే ఆధారమన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి పోతున్న తరుణం లో నీటిని పొదుగా వాడుకోవాలని సూచించా రు. హెచ్ఓ శ్రీకాంత్, శ్రీవాణి, కురుమయ్య, ఏ ఈవో మధు, కృష్ణవేణి, సువర్ణ పాల్గొన్నారు.

# ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలి



**నారాయణపేట, నవభూమి:-** ప్రస్తుత వేసవిలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని మునిసిపల్ కమిషనర్ భోగేశ్వర్లు కోరారు. శనివారం ఉదయం ఆయన సిబ్బందితో కలిసి మునిసిపాలిటీ పరిధిలోని ఏడో వార్డు అశోక్‌నగర్‌లో పర్యటించారు. వార్డులో ప్రతీ ఇం టికి వెళ్లి తాగునీటి సరఫరాను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఓ ఇంటికి వెళ్లగా నీరు పట్టుకుంటున్న మైనొద్దీన్ అనే వ్యక్తితో మాట్లాడారు. తాగునీరు సమృద్ధిగా వస్తుందని ఆయన కమి షనర్‌కు వివరించారు. అలాగే పారిశుధ్య సేవలు, వీధి దీపాల గురించి ప్రజలను అడిగి తెలు సుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మునిసిపల్ సిబ్బంది అధిక ప్రాధాన్యతనివ్వాలని కమిషనర్ సూచించారు. ఆ తర్వాత ఆయన అశోక్‌నగర్‌లో ఓపెన్ స్థలాలను పరిశీలించారు.

# ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

**మక్తల్, నవభూమి:-** ధన్వాడ మండల కేంద్రంలో శనివారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని జ రుపుకున్నారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. నీటి సంరక్షణపై నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం నీటి సంరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. నీటిని వృథా చేయొద్దన్నారు. నీటి సంరక్షణలో అందరు పాల్పంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, ఫరీదాసుల్తానా, సుభాషినిలు పాల్గొన్నారు. అదేవిధంగా, పేట జిల్లా పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వాక్‌ఫర్ వాటర్ వలంటీర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జల ప్రతిజ్ఞ చేశారు. వలంటీర్ వీరమల్లేష్, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జల సంరక్షణపై యంగ్ ఎర్త్ లీడర్ సమన్వయకర్త, పాఠశాల ఉపాధ్యాయుడు వార్ల మల్లేశం అవగాహన కల్పించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని, భూగర్భ జలాలను పెంచే చర్యలు చేపట్టాలన్నారు. జల సంరక్షణ కోసం కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మరికల్‌లోని శ్రీవాణి పాఠశాల విద్యార్థులు గ్రామ పురవీధుల గుండా ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరాగాం?ధీ చౌర స్తాలో నీటి వినియోగంపై ప్రజలకు నాటక రూపంలో నృత్య ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వీనతమ్మ మాట్లాడారు. కరస్పాండెంట్ పూర్ణిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మక్తల్ పట్టణంలోని న్యూనోబుల్ టాలెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల విద్యార్థులను పాలమూరు జిల్లా కేంద్రంలోని మయూరీ పార్కుకు తీసుకువెళ్లి మొక్కలు, నీటి పొదుపుపై అవగాహ న కల్పించారు. అనంతరం విద్యార్థులచే నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల డైరెక్టర్లు నాగరాజు, నింగప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శీలించారు.

